ఆర్టీసీ సిబ్బందిపై దాడులు సరికాదు

- హయత్‌నగర్ కండక్టర్‌పై దాడి దురదృష్టకరం
- నిందితులపై హిస్టరీ షీట్స్
- సమస్యలుంటే సంస్థ దృష్టికి తెస్తే పరిష్కరిస్తాం
- దాడులను ఖండించిన ఆర్టీసీ యాజమాన్యం

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): ఆర్టీసీ సిబ్బందిపై కొందరు దాడులకు దిగడాన్ని సంస్థ తీవ్రంగా ఖండించింది. ప్రతిరోజూ సగటున 55 లక్షల మంది ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్న సిబ్బందిని దుర్భాషలాడుతూ దాడులు చేయడం ఏమాత్రం సమంజసం కాదని పేర్కొంది. ఆర్టీసీ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించే, దాడులకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలుంటాయని, నేరస్థులపై హిస్టరీ షీట్స్ తెరిచేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించిం ది. సిబ్బందిలో ఆత్మస్థైర్యం దెబ్బతీసే ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఏ మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేసింది.

ముగ్గురు కండక్టర్లపై మహిళల దాడులు

కండక్టర్లపై ఇటీవల మూడుచోట్ల మహిళలు దాడులకు దిగారు. హయత్‌నగర్ డిపో-1కు చెందిన ఇద్దరు కండక్టర్లను దుర్భాషలాడుతూ వేర్వేరుగా దాడికి దిగారు. చిల్లర విషయంలో ఓ మహిళ, గుర్తింపు కార్డును చూపించి జీరో టికెట్‌ను తీసుకోవాలని కండక్టర్ చెప్పినందుకు మరో మహిళ కండక్టర్లను దూషించారు. పికెట్ డిపోనకు చెందిన మహిళా కండక్టర్‌పై యాదగిరిగుట్టలో కొందరు మహిళలు సామూహికంగా దాడి చేశారు. ఈ ఘటనలపై ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేయగా, దర్యాప్తు జరుగుతున్నది.

ఫిర్యాదులకు వ్యవస్థ ఏర్పాటు

ప్రయాణికులు తమ ఫిర్యాదులు, సమస్యలను సంస్థ దృష్టికి తీసుకొచ్చేందుకు బస్‌భవన్‌లో పటిష్టమైన వ్యవస్థను సంస్థ ఏర్పాటు చేసింది. 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా 040-69440000, 040-23450033ను అందుబాటులోకి తెచ్చింది. ఫిర్యాదులను సోషల్ మీడియా ద్వారా సంస్థ దృష్టికి తీసుకురావచ్చని ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. అలాగే, నేరుగా సమీపంలోని డిపో కార్యాలయాలకు వెళ్లి వివరించవచ్చని సూచించారు. ఫిర్యాదు సంస్థ దృష్టికి తెస్తే, వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని, సహనం కోల్పోయి దాడులకు పాల్పడటం సరైంది కాదని సంస్థ సూచించింది.

3 నుంచి తిరుమలలో ధార్మిక సదస్సు

- దేశవ్యాప్తంగా 57 మంది పీఠాధిపతుల రాక
- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): తిరుమలలో ఈ నెల 3 నుంచి 5 వరకు టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సును నిర్వహించనున్నట్టు సంస్థ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అక్కడ జరుగుతున్న సదస్సు ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని మారుమూల ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా ఉన్న 57 మంది పీఠాధిపతులు, స్వామీజీలు, భావసారూప్యం గల సంస్థల ప్రతినిధులు హాజరవుతారని వివరించారు. వారి సలహాలు, సూచనలతో ధర్మ ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని చెప్పారు.

శ్రీవారి దర్శనానికి వచ్చిన బస్సు డ్రైవర్ హత్య

శ్రీవారి దర్శనం కోసం వచ్చిన బస్సు డ్రైవర్ హత్యకు గురయ్యారు. పాత తిరుచానూరు రోడ్డులోని ప్రైవేటు వాహనాలు నిలిపే స్టాండ్‌లో ఈ ఘటన చోటుచేసుకున్నది. 55 మంది శ్రీవారి భక్తులతో ఛత్తీస్‌గఢ్ కోబ్బా నుంచి తిరుపతికి బస్సు వచ్చింది. మృతుడు అలహాబాద్‌కు చెందిన చంద్రసేన్ తివారి(52)గా గుర్తించారు.క్లీనర్ నిరంజన్‌పై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

సీవీ ఆనంద్ పేరుతో మరో 4 నకిలీ ఖాతాలు

- ఇటీవల ఫేస్‌బుక్‌లో 2 ఖాతాలను తొలగించిన పోలీసులు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 31 (నమస్తే తెలంగాణ): ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ పేరుతో సోషల్ మీడియాలో పదే పదే నకిలీ ఖాతాలు పుట్టుకొస్తున్నాయి. దీనిపై ఇప్పటికే సీసీఎస్ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో ఏసీపీ చాంద్‌పాషా నేతృత్వంలోని దర్యాప్తు బృందం ఇటీవల ఫేస్‌బుక్ నుంచి 2 నకిలీ ఖాతాలను తొలగించింది. ఈ కేసు విచారణ క్రమంలో మరో 4 నకిలీ ఖాతాలు బయటపడ్డాయి. వీటిలోని ఓ ఖాతాలో డబ్బులు కావాలంటూ సైబర్ నేరగాళ్లు పెట్టిన మెసేజ్‌కు ఓ అమాయకుడు స్పందించి రూ.80 వేలు డిపాజిట్ చేసినట్టు వెలుగులోకి వచ్చింది. ప్రముఖులు, పోలీస్ ఉన్నతాధికారుల పేర్లతో రాజస్థాన్, జార్ఖండ్, బీహార్ తదితర రాష్ట్రాల్లోని సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతాలు తెరిచి, అత్యసరంగా డబ్బు కావాలంటూ మెసేజ్‌లు పెడుతున్నట్టు తెలిసింది. దీంతో సోషల్ మీడియాలో ఎవరైనా అధికారుల పేరిట డబ్బు కావాలని అడిగితే వాటిని నకిలీ ఖాతాలుగా గుర్తించాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు.

బిట్‌కాయిన్ పేరిట 6 లక్షలకు టోకరా

- కరీంనగర్ జిల్లాలో మోసం

వీణవంక, జనవరి 31: బిట్ కాయిన్ పేరిట ఓ యువకుడు ఆన్‌లైన్‌లో రూ.6 లక్షలు మోసపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం దేశాయిపల్లి పరిధి ఐలాబాద్‌కు చెందిన పురంశెట్టి వెంకటేశ్ మొబైల్ ఫోన్‌కు జనవరి 27న ఓ ఆగంతకుడి నుంచి లింక్ వచ్చిది. దీన్ని ఓపెన్ చేయగా బిట్‌కాయిన్స్ కొనుగోలు చేస్తే పెద్ద మొత్తంలో లాభం వస్తుందని వివరాలు ఉన్నాయి. ఇది నిజమేనని నమ్మిన వెంకటేశ్ ఆగంతకుడి ఖాతాకు రూ.6,42,040 పంపించి బిట్‌కాయిన్స్ కొనుగోలు చేశాడు. అయితే రెండు రోజులు గడిచినా నగదు రాకపోవడంతో మోసం పోయానని గ్రహించి బుధవారం వీణవంక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

గట్టుసింగారంలో లభించిన అవశేషాల చిత్రాన్ని చూపుతున్న కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు

గట్టుసింగారంలో లక్షలాది ఏండ్ల నాటి అవశేషాలు

- రాతిచిత్రాలు, పరికరాలు లభ్యం
- కొత్త తెలంగాణ చరిత్ర బృందం వెల్లడి

ఖైరతాబాద్, జనవరి 31 : పెద్దపల్లి జిల్లా గట్టుసింగారం మండలం సీతమ్మలొద్దిలో లక్షలాది ఏండ్ల నాటి విలువైన అవశేషాలు, రాతిచిత్రాలను గుర్తించామని కొత్త తెలంగాణ చరిత్ర బృందం తెలిపింది. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బృందం గౌరవ సలహాదారులు, రాతిచిత్రాల నిపుణులు డాక్టర్ బండి మురళీధర్‌రెడ్డి, కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ మీడియాతో మాట్లాడుతూ... గట్టుసింగారానికి ఆనుకొని ఉన్న దట్టమైన అడవిలో 50 అడుగుల ఎత్తు, వెయ్యి అడుగుల పొడవున్న పడిగెరాయి, ఇసుకరాతి గుహ, 200 అడుగుల పొడవున్న ఆరు పడిగె రాయి కప్పులతో కూడిన గుహలను, రాతిచిత్రాలు, రాతియుగం నాటి పరికరాలను గుర్తించామని తెలిపారు. మధ్య రాతియుగం (ప్రస్తుతానికి 12వేల ఏండ్లు) నుంచి క్రీస్తుశకం (1 నుంచి 6వ శతాబ్దం)కు చెందిన ఈ రాతిచిత్రాలు ఎరుపురంగు, తెలుపు, పసుపురంగుల్లో ఉన్నట్టు పేర్కొన్నారు. రాతిచిత్రాలపై స్త్రీ, పురుషులు ఆహార్యములు, జింకల తొక్కుడు గీతలు కనిపించాయని తెలిపారు. చరిత్రలోనే తొలిసారిగా ఐదు శాతవాహనకాలపు శాసనాలు, ఒక విష్ణుకుండినుల కాలం నాటి శాసనాలు లభించాయని, ఇవి తెలంగాణ చరిత్రను తిరగరాసే ఆధారాలని వివరించారు.

నకిలీ పాస్‌పోర్టు కేసులో ఏఎస్సై లక్ష్మణ్ అరెస్టు

- రిమాండ్‌కు తరలిస్తూ కోర్టు ఆదేశాలు
- ఆరుగురు నిందితుల కస్టడీ పొడిగింపు

నాంపల్లి కోర్టులు, జనవరి 31 (నమస్తే తెలంగాణ): నిజామాబాద్ జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్సై)గా పనిచేస్తున్న ఎర్ర లక్ష్మణ్‌ను నకిలీ పాస్‌పోర్టు వ్యవహారంలో సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. పాస్‌పోర్టు చట్టంతోపాటు ఐపీసీలోని 420, 465, 468, 471, 120-బీ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేసి 15వ నిందితుడిగా చేర్చారు. బుధవారం ఆయనను కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు తరలించారు. శ్రీలంక దేశస్థుల నుంచి రూ.5 వేల చొప్పున వసూలు చేసి వారికి అక్రమంగా భారత పాస్‌పోర్టులు లభించేలా లక్ష్మణ్ సహకరించాడని సీఐడీ అధికారులు కేసు డైరీలో పేర్కొన్నారు. ఇదే కేసులో అబ్దుస్ సత్తార్ ఉస్మాన్ అలీ జవహరి, మహ్మద్ కమ్రుద్దీన్, పోచంపల్లి దేవరాజ్, చెప్పల సుభాష్, పెద్దూరి శ్రీనివాస్, మురళీధరన్ అనే ఆరుగురు నిందితులను మరో రెండ్రోజులు కస్టడీకి అప్పగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో వారిని గురువారం జైలు నుంచి సీఐడీ కార్యాలయానికి తరలించనున్నారు.

'ఫెడెక్స్' చీటర్‌పై 105 కేసులు

- కొరియర్‌లో డ్రగ్స్ అంటూ మోసాలు
- దేశవ్యాప్తంగా నేరాలు చేస్తున్న ముఠా
- కీలక సైబర్ చీటర్‌ను అరెస్టుచేసిన పోలీసులు

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 31 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడే ముఠాకు చెందిన సైబర్ నేరస్థుడిని సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. దేశవ్యాప్తంగా నిందితుడిపై 105 కేసులు నమోదు కాగా, 14 కేసులు తెలంగాణకు చెందినవిగా ఉన్నట్టు సైబర్‌క్రైమ్ పోలీసులు గుర్తించారు. జాయింట్ సీపీ రంగనాథ్ కథనం ప్రకారం.. 'కొరియర్‌లో డ్రగ్స్, ఇతర నిషేధిత పదార్థాలు సరఫరా చేస్తున్నారు.. మేం కస్టమ్స్ అధికారులం, మీపై కేసు నమోదైంది, సీబీఐ, ఆర్బీఐ అధికారులతో మాట్లాడాలి' అంటూ బెదిరిస్తూ సైబర్ నేరగాళ్లు లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ ముఠాలతో చేయి కలిపిన జావెద్ నవాబ్ యాకుబ్‌ఖాన్ అనే వ్యక్తి వారికి బ్యాంకు ఖాతాలు సరఫరా చేసేవాడు. అమాయకుల నుంచి ఆయా ఖాతాల్లో డిపాజిట్ అయిన మొత్తంలో 10 శాతం ఆయూబ్‌ఖాన్ కమీషన్‌గా తీసుకొనేవాడు. కవాడిగూడకు చెందిన వ్యక్తి కూడా 'మీ పేరుతో పార్సిల్ వచ్చింది, మేం కస్టమ్స్, ఆర్బీఐ అధికారులమంటూ బెదిరించి రూ. 8,74,998 కాజేశారు. దీనిపై బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. సైబర్‌క్రైమ్ పోలీసులు దర్యాప్తు జరిపారు. బాధితుడు డిపాజిట్ చేసిన బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి, ఆ ఖాతా జావెద్ నవాబ్ యాకుబ్‌ఖాన్‌దిగా గుర్తించి అరెస్టుచేశారు. ఈ ఖాతాలో దేశవ్యాప్తంగా రూ.2.85 కోట్ల లావాదేవాలు జరిగినట్టు గుర్తించి ఖాతాను ఫ్రీజ్ చేశారు. నిందితుడిని అరెస్టుచేసి, కోర్టులో హాజరుపరిచారు

దళితుడిననే నన్ను పిలవడం లేదు

- అభివృద్ధి కార్యక్రమాలకు ఆహ్వానించని అధికారులు
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కన్నెపల్లి ఎంపీటీసీ నిరసన

కౌటాల, జనవరి 31: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కన్నెపల్లి పరిధిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు అధికారులు తనను పిలవడం లేదని స్థానిక ఎంపీటీసీ దుర్గం మోతీరాం ఆరోపించారు. కేవలం దళితుడినన్న కారణంతోనే ఆయా కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం లేదని విమర్శించారు. కన్నెపల్లి పంచాయతీ పరిధి ఎడ్లగూడలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని, స్థానిక ఎంపీటీసీ అయిన తనను పిలవకుండానే పనులు ఎలా ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రజలు గెలిపించుకున్న ప్రజాప్రతినిధిగా కూడా తనను గుర్తించకపోవడం బాధాకరమని వాపోయారు. దీనిని నిరసిస్తూ కౌటాల మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై స్థానిక నాయకులతో కలిసి బైఠాయించారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేస్తానని ఎంపీటీసీ పేర్కొన్నారు. సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ నిరసనకు బీఎస్పీ నాయకులు మద్దతు పలికారు.

ఎన్నికైన గంటలోనే పార్టీ ఫిరాయింపు

- బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్



పెద్దపల్లి రూరల్, జనవరి 31: ఆయన బీఆర్‌ఎస్ పార్టీ తరపున సింగిల్ విండో డైరెక్టర్, వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యాడు. అసెంబ్లీ ఎన్నికల ముందర బీఎస్పీలో చేరాడు. చైర్మన్ గిరి కోసం మళ్లీ అవకాశవాద రాజకీయానికి తెరలేపాడు. తనను ఎన్నుకుంటే న్యాయం చేస్తానని డైరెక్టర్లను నమ్మించాడు. ఎన్నికైన గంటలోనే రాష్ట్రంలో అధికార కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యాడు. ఎమ్మెల్యే విజయ రమణారావు సమక్షంలో మూడు రంగుల కండువా కప్పుకొని తన అసలు రంగు బయటపెట్టాడు. రంగులు మార్చే ఊసరవెల్లే సిగ్గుపడేలా అవకాశవాదానికి పరాకాష్టగా నిలిచిన ఘటన.. బుధవారం పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ ఎన్నిక సందర్భంగా చోటుచేసుకున్నది. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తంలో నగదు 'చేతు'లు మారినట్టు ఆరోపణలు గుప్పుమంటుండగా.. ఓటేసిన డైరెక్టర్లు అవాక్కయ్యారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్‌గా బీఆర్‌ఎస్‌కు చెందిన దాసరి చంద్రారెడ్డి, వైస్ చైర్మన్‌గా చింతపండు సంపత్ ఎన్నికయ్యారు. బాధ్యతలు చేపట్టి నాలుగేండ్లు పూర్తికావడంతో చైర్మన్‌పై 13 మంది డైరెక్టర్లకు గానూ 11 మంది అవిశ్వాసం పెడుతూ డీసీవో శ్రీమాలకు జనవరి 8న నోటీసు ఇచ్చారు. ఈ మేరకు డీసీవో శ్రీమాల చైర్మన్ స్థానానికి నామినేషన్ వేయాలని ప్రకటించడంతో సంపత్ నామినేషన్ దాఖలు చేశారు. ఒకే నామినేషన్ రావడంతో సంపత్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు డీసీవో ప్రటించారు. కాగా.. సంపత్ చైర్మన్‌గా ఎన్నికైన గంటలోనే బ్రాహ్మణపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరాడు.

హజ్‌యాత్ర సహాయకుల ఎంపికకు దరఖాస్తులు

హైదరాబాద్, జనవరి 31 (నమస్తే తెలంగాణ): హజ్ యాత్రికులకు సహాయకులుగా వెళ్లే వారి ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. యాత్రికులకు ప్రయాణంలో సహకారం అందించేందుకు 300 మంది సహాయకుల ఎంపిక కోసం, అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు పేర్కొన్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులై ఉండి, 50 ఏండ్ల వయసు మించని వారు, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నవారు అర్హులని కమిటీ పేర్కొన్నది. అర్హులైన వారు ఫిబ్రవరి 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలని, లాటరీ పద్ధతిలో ఈ ఎంపిక ఉంటుందని, పూర్తి వివరాలకు నాంపల్లిలోని హజ్ కమిటీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపింది. మే లేదా జూన్ నెలలో ప్రారంభంకానున్న ఈ హజ్ యాత్రకు వెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 7,790 మంది ఇప్పటికే ఎంపికయ్యారు.

చేర్యాలలో గంజాయి చాక్లెట్ల పట్టివేత

చేర్యాల, జనవరి 31: సిద్దిపేట జిల్లా చేర్యాలలో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ మహేంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన రాకేశ్‌కుమార్ ఏడాదిగా చేర్యాల ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. బీహార్ నుంచి గంజాయి చాక్లెట్లు తీసుకువచ్చి విక్రయిస్తున్నాడు. నిందితుడు ఎక్కువగా ఇదే ప్రాంతంలో పనులు చేసే బీహార్ కార్మికులకు అమ్ముతున్నాడు. నిందితుడి నుంచి 30 ప్యాకెట్లలో 1,200 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ సీఐ తెలిపారు. రాకేశ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి సిద్దిపేట కోర్టులో హాజరుపర్చినట్టు పేర్కొన్నారు.

నేటి నుంచి కరీంనగర్‌లో రాష్ట్ర స్థాయి ఆర్థోపెడిక్ వైద్యుల సదస్సు

విద్యానగర్, జనవరి 31: ఆర్థోపెడిక్ వైద్యుల 9వ రాష్ట్ర సదస్సును మొట్ట మొదటిసారిగా కరీంనగర్‌లోని వీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్టు కరీంనగర్ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ (కోసా) అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి తెలిపారు. గురువారం నుంచి నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ సదస్సు ఆర్థోపెడిక్ విద్యార్థులు, ఆర్థోపెడిక్ వైద్యులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆర్థోపెడిక్ వైద్య విధానంలో ఆధునిక పద్ధతుల ఆవిష్కరణలు, నూతన వైద్య విధానాలను వివరించనున్నట్టు చెప్పారు. రోబోటిక్ లైవ్ సర్జరీలు ఉంటాయని, సదస్సుకు దేశ విదేశాల నుంచి సీనియర్ వైద్యులు హాజరవుతారని తెలిపారు.

SUPER HIT... నేడే చూడండి

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ఏఎంబి - గచ్చిబౌలి 10.15 1.05,7.35,10.30, తమిళ్: 4.25PM
ఏఏఏ ఎ/సి - అమీర్‌పేట్ 10.30,1.30,4.35,7.30,10.25
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.55,10.50, తమిళ్: 11.00,7.50PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 2.00,11.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,1.00,8.00,10.40
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,1.40,7.10,10.20
PVR నెక్సస్ - కూకట్‌పల్లి 10.00 1.00,7.30,10.40 తమిళ్: 4.20PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50,1.05,7.50,11.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.10,1.10,4.15,10.50
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.05,1.15,7.40,10.50
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.20,4.10,10.40PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.30,1.40,8.00,11.10
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.10,12.40,7.50,11.00
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 10.20,4.10,10.40PM
లులు మాల్ - కూకట్‌పల్లి 1.10,11.05 తమిళ్: 7.45PM
CCPL - మల్కాజ్‌గిరి 1.10,4.00,11.00 తమిళ్: 10.05PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.00,1.10,4.25,7.40 తమిళ్: 10.55PM
మంత్రామాల్ - అత్తాపూర్ 1.10,4.10,10.55 తమిళ్: 10.30PM
సుధ - శాలిబండ 1.40,8.10 తమిళ్: 11.15PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.50,1.50,7.30,10.40
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.45,7.20,10.30PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 12.30,7.20PM
సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.15,1.45,7.20,10.30
అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.30,1.40,7.30,10.40
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.00,3.50,10.30PM
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.00,3.50,10.30PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,3.50,10.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.00,10.50PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.50,11.00PM
ఎఎంఆర్ - మౌలాలి 2.00,8.30 తమిళ్: 12.45PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30,4.30,10.45PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.20,7.15,10.25PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.25,1.30,4.35,7.35,10.20
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30,1.35,7.30,10.30
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.00,7.30,10.35
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.35,7.15PM
సినీప్లానెట్ - కొంపల్లి 10.25,1.30,7.20,10.35
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00,4.50,7.50PM
టివోలి - సికింద్రాబాద్ 10.45,4.40,10.40PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.15PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,1.20,4.25,7.25,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.30PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,5.00,8.00,10.55
జెపి - చందానగర్ 10.25 1.30,4.35,7.35,10.20
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.45PM
లక్ష్మీ - కర్మన్‌ఘాట్ 2.30PM
సంగీత - ఆర్.సి.పురం 6.30,9.30PM
మహాలక్ష్మి ఎ/సి - కొత్తపేట్ 11.15,2.30,9.45PM
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,6.15PM
తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.152.15,6.15,9.15
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.00,6.15PM
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 2.00,9.00PM
సాయిపూజ 70 ఎ/సి - సూరారం 2.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,6.00PM
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 2.15,9.15PM
ఏషియన్ జ్యోతి - ఆర్.సి.పురం 11.00,2.00PM
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,6.00PM
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.30,2.30
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 11.00,6.15PM
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00PM
BR హైటెక్ 70 ఎ/సి - మాదాపూర్ 11.00,6.00
VLS శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,6.00PM
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00PM
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15PM
యాకుత్‌మహల్ - యాకుత్‌పుర 12.15,3.15,6.30,9.45
వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మీకళామందిర్ - అల్వాల్ 6.30,9.30PM
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 2.00,9.00PM
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,6.00PM

రేపే బ్రహ్మాండమైన విడుదల

శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 2.00,9.00PM

ఏఎంబి - గచ్చిబౌలి 10.30,7.25PM
ఏఏఏ - అమీర్‌పేట్ 10.35,4.40
తాళ్కూరి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,6.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.50PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,7.50PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.15,10.50PM
PVR నెక్సస్ - కూకట్‌పల్లి 11.00,7.40,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,5.15,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50,10.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.50,10.50PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.30,7.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 2.15,8.00PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.00,8.00PM
PVR ఎస్2 - మల్లాపూర్ 5.00,10.50PM
లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,5.00PM
CCPL - మల్కాజ్‌గిరి 11.30,5.10PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 1.35,10.40PM
మంత్రామాల్ - అత్తాపూర్ 1.35,10.40PM
సుధ - శాలిబండ 2.25,8.10PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.00,8.00,10.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,4.40,10.30PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 2.00,10.30PM
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
సత్యనెక్లెస్ - కవాడిగూడ 10.40,3.45,10.40PM
అశోక - వై.జంక్షన్ 10.40,4.20,10.30PM
మిరాజ్ - దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.50PM
మిరాజ్ - ఐడిపిఎల్ 1.35,10.50PM
మిరాజ్ - చందానగర్ 1.35,10.50PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 8.00PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 2.05PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 2.00PM
సికింద్రాబాద్ 5.30,10.40PM
ఎఎంఆర్ - మౌలాలి 12.30,9.00PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 4.30,9.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30,7.45PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.45,1.35PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.35,1.15,7.35PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.15,6.15,9.30PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.00,7.00PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.15,8.15PM
జెపి - చందానగర్ 10.30,7.40PM
జెమిని ఎ/సి - మంచిర్యాల
ముక్త శ్రీనివాస్ - కరీంనగర్
ప్రతిమా ఎ/సి - కరీంనగర్
మల్టిప్లెక్స్ ఎ/సి - గద్వాల్
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
జిహెచ్ఆర్ ఎ/సి - కోదాడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
గీతా ఉషా ప్రసాద్ - నిజామాబాద్
వేణుమాల్ - నిజామాబాద్
సినిమాస్ ఎ/సి - ఆర్మూర్
పివిఆర్ యస్2 - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ప్రియా డీలక్స్ - కామారెడ్డి
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
శ్రీనివాస - మహబూబ్‌నగర్
తిరుమల ఎ/సి - నల్గొండ
సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్
ముకుంద్ - మహబూబాబాద్
సితార ఎ/సి - సంగారెడ్డి
తోర్ సినిమాస్ - పాల్వంచ
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
భవాని ఎ/సి - కాజీపేట్
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
మిరాజ్ ఎ/సి - రాయచూర్

విజయవంతమైన 3వ వారం

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.10,2.40,6.10,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 2.15,9.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.50PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.10PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 3.55PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.20PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.30PM
PVR ఎస్2 - మల్లాపూర్ 4.20PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 4.30PM
మంత్రామాల్ - అత్తాపూర్ 4.25PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.25PM
అశోక - వై.జంక్షన్ 4.30PM
మిరాజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.30PM
మిరాజ్ - ఐడిపిఎల్ 4.30PM
మిరాజ్ - చందానగర్ 4.30PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.35PM

విజయవంతమైన 3వ వారం

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.002.30,6.00,9.20
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 2.00,9.15
సినీటౌన్ ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30PM
తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 2.00,9.00PM
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,6.00PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.00,7.00,10.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.00,7.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,7.30,10.50PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,7.20,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 10.10,7.30,10.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,7.30,10.50PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.00,7.30,10.50PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 7.30,10.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.45,11.00PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.20,11.00PM
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 7.30,10.50PM
లులు మాల్ - కూకట్‌పల్లి 10.00,10.45PM
CCPL - మల్కాజ్‌గిరి 10.45,4.35PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.10,4.35,11.00PM
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.05,10.30PM
సుధ - శాలిబండ 10.40,4.50PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.20,7.20,10.40PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.55,7.50,10.50PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 12.55,10.30PM
సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.15,7.30,10.50PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.45,6.40,10.00PM
మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 7.30,10.40PM
మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 1.10,7.30PM
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 7.30,10.30PM
- మౌలాలి 2.00PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.30,7.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.20,10.20PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.40,10.30PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.40,9.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.20,4.25,7.30PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.15,4.20PM
ఏషియన్‌రాధిక - కాప్రా 1.15,7.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.30,4.15,7.35PM
ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.15,7.30,10.40
ఏఏఏ ఎ/సి - అమీర్‌పేట్ 1.05,4.15,7.20PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 4.35
టివోలి - సికింద్రాబాద్ 1.00,7.20PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35,10.40PM
దిల్‌సుఖ్‌నగర్ 9.15PM
షా - చింతల్ 2.45PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.30,2.15,11.15PM
జెపి ఎ/సి - చందానగర్ 4.307.35,10.40PM